# అమృతమథనం

బెంగాలిమూలం : కానాయ్‌కుందూ

అనువాదం : కొమ్మిశెట్టి మోహన్





**"పరమపిత పరమేశ్వరుని ప్రపంచంలో నువ్వు పుట్టటం నిజమే. కానీ ఇతరుల మాదిరి నువ్వు పరమేశ్వరుని స్వహస్తాలతో తయారు చేయబడలేదు. నీ శరీరరూపాన్ని ఎవరో రాక్షసుడు సృష్టించాడు, రాక్షసుడు..." సంత బజారు వైపు నడుస్తూ బితాన్ కఠోరంగా అన్నాడు.**

ఆమె నడుముకు కట్టుకున్న జోలెనిండా పప్పులు, ఉల్లిపాయలు తెచ్చుకుంది. సంతకు బయలు దేరిన క్షణం నుంచీ జుమేలీ ఏకధాటిగా పిడికిళ్ళ కొద్దీ పప్పులు నోట్లో పోసుకుని నములుతూనే వుంది. అడవులు, గుట్టలు, కొండలు అన్నిటినీ కాలినడకన దాటుతున్నా 'భీమతాల్' సంతబజారు ఇంకా సుమారుగా ఒకటిన్నర క్రోసుల దూరముంది. దారిపొడవునా మధ్యమధ్యలో చిన్న చిన్న గ్రామాలు, బస్తీలు కూడా వున్నాయి. దారిలో మిట్టలు, గనిమలు, మైదానాలు వున్నాయి. ప్రత్యేకంగా చెప్పుకోతగ్గది నది. అది పేరుకు మాత్రమే నది. అందులో నీరు చాలా తక్కువగా వుంటుంది. ఇక్కడ గ్రామీణ అమ్మాయిలు ఆదివాసీ పద్ధతిలో చీరలు కాళ్లకు కొంచెం పైకి కట్టుకుని వుంటారు. అందువలన వారు తమ చీరలు పైకి ఎత్తి పట్టుకోకుండానే నదిలో నడిచి వెళ్తూ వుంటారు. సంతకు ప్రయాణీకులంతా కాలినడకన గుంపుగా వెళుతున్నారు. వారిలో స్త్రీలు, పురుషులు కూడా వున్నారు. అంతమందిలో విషంలో ముంచిన కత్తి గుండెలోతుల్లోకి గుచ్చుకున్నట్లు అతని మాటలు వినగానే శరీరమంతా అగ్నిలో మండిపోతున్నట్లు ఆమె మండిపోయింది.

రాక్షసులు తన శరీరాన్ని సృష్టించినా, పరమేశ్వరుడే సృష్టించినా, తన శరీరాన్ని స్వయంగా తాను మాత్రం తన చేతుల్తో సృష్టించలేదు. మిగిలిన ఆడపిల్లల కంటె కొంచెం సన్నటి శరీరం. మరో భేదం ఏమంటే, తనకి మిగిలిన ఆడపిల్లల కంటె ఆకలి కొంచెం ఎక్కువ. చేతులు, కాళ్ళు, ముఖం, కళ్ళు, ముక్కు లాంటి శరీరావయాలన్నీ బాగానే వున్నాయి. తాను రోగిష్టిదో, స్థూలకాయురాలో, కురూపో కూడా కాదు. వక్షస్థలంపై ఉబికి వున్న స్థనాలు రెండు దుర్గాదేవి ప్రతిమలకంటె విశాలంగాను, అందంగాను, నునుపుగాను వున్నాయి. సహజంగానే చూపుల్లో నాటుకుపోతాయి. సాధారణంగా అందరూ ముందు ఆమె పాలిండ్లపైనే చూపులు నిలుపుతారు. పొంగిపొరలు తున్న పాల బిగువు వలన విపరీతమైన నొప్పిగా వుంది. కదలడానికి మెదలడానికి కూడా కష్టంగా వుంది. అటు ఇటు తిరిగినప్పుడు నొప్పిపుడుతున్నాయి. కూచున్నప్పుడు కూడా నొప్పితో చాలా బాధపెడుతున్నాయి.

బితాన్ మళ్ళీ తొందరపెట్టాడు. "ఇకనైనా బయలుదేరుతావా, లేదా? తినడం అయిందా లేదా? కొంచెం తొందరగా తెములు, అలా చూడు, మన వెనుకనున్న ప్రయాణీకులు కూడ మనకంటె ముందు వెళ్లిపోయారు. నువ్వే చెప్పు. నీకు ఇంతగా చెప్పాలా? కొంచెం ముందుగా చేరుకుంటే నీకే విశ్రాంతి దొరుకుతుంది. త్వరత్వరగా అడుగులు వెయ్యి".

అంతగా ఉత్సాహపరచినా ఆమె పరిస్థితి అలాగే వుంది. పెద్ద పెద్ద అడుగులు వేయలేకపోతోంది. తొందరపడటంవలన, పెద్ద పెద్ద అడుగులు వేయటం వలన ఆమెకు విపరీతంగా నొప్పిపుడుతోంది. ఆదరాబాదరాగా, వేగంగా అడుగులు వేయ




డంవలన ఆమె పెద్ద పెద్ద పాలిండ్లు రెండూ వూగుతున్నాయి. ఆమెకు ఇంకా ఎక్కువగా నొప్పి కలుగుతోంది. ప్రాణాలెగిరిపోతాయేమో అన్నట్లుంది. ఆ బాధ భరించడం కంటె చచ్చిపోవడమే మంచిది. బితాన్‌కు మాత్రం డబ్బు దండుకోవడం మాత్రమే తెలుసు. తనచేతుల్లో డబ్బు ఎప్పుడు వచ్చిపడుతుందా అన్నదే అతని ఏకైక లక్ష్యం. ఆమె సంపాదనతో డబ్బు కూడబెట్టాలనే తప్ప, ఆమె ఎంత బాధననుభవిస్తోందో తెలుసుకోవాలని వుండదు. అందుకనే అప్పుడప్పుడు ఆమెకు మనసులో చచ్చిపోవాలనిపిస్తుంది. కానీ బితాన్ అలా ఆమెను చావనివ్వడు. ఒకసారి వరదలొచ్చినపుడు నదీ ప్రవాహంలో ఆమెను తన గుండెలకు హత్తుకుని ఈదుతూ బయటకు తెచ్చాడు. మరోసారి ఆమె ఎత్తయిన కొండమీది నుంచి క్రింద లోయలోకి దూకి చావబోతుండగా వెనుక వైపు నుంచి వచ్చి గట్టిగా ఒడిసిపట్టుకున్నాడు. కళ్ళలో నిప్పులు కురిపిస్తూ కోపంగా అన్నాడు.

''ఒసే, కులటా! నువ్వు నన్ను ఆకలితో చంపాలనుకుంటున్నావా? నువ్వు చచ్చి, నాకు ఆదాయం లేకుండా చేసి, తిండికి కూడా లేకుండా నన్ను అన్యాయంగా చంపాలనుకుంటున్నావా? నువ్వు సంపాదిస్తున్న డబ్బు నేనొకణ్ణే మింగేస్తున్నానా? నీ కడుపు కూడా నింపుతున్నాను కదా? నీకు బట్టలు, ఇతర వస్తువులు కొనివ్వటం లేదూ? నీ ముక్కుకున్న పుడక, చెవులకి వ్రేలాడుతున్న జుంకీలు ఇవన్నీ నేను కొన్నవికాదా? చావాలనుకున్నదానివి పెళ్ళి చేసుకోకముందే ఎందుకు చావలేదు. ఒకవేళ నాతో తెగ తెంపులు చేసుకుని పారిపోవాలనుకుంటే, కన్యాశుల్కం మొత్తం నాకు ఇచ్చేసి, నువ్వు ఎక్కడికి వెళ్ళాలనుకుంటే అక్కడికి వెళ్ళిపో''.

బితాన్ తరచుగా అనే ఇలాంటి మాటలు వాస్తవానికి 'ఇకచాలు' అని చెప్పడానికి మాత్రమేననీ, వీటిని కార్యరూపంలో పెట్టాలనే ఉద్దేశం అతనికి ఏమాత్రం లేదనీ, జుమ్‌లీ మనసు తెలుసు. బితాన్ తనని వెళ్లనిస్తాడా? ఒకవేళ తాను నిజంగా ఎక్కడికైనా వెళ్లిపోతే బితాన్ వ్యాపారమంతా ఒక్కసారిగా ఠక్కున ఆగిపోదూ? తనకు ఏరకంగానూ విముక్తి దొరకదన్నదే ప్రస్తుత పరిస్థితి. తన రెండు పాలిండ్ల పాల సంపదే తనని ఎక్కడికీ పారిపోనివ్వదు. ఆమెకున్న అన్ని బాధల్లోకి అదే పెద్ద బాధ. ఈ బాధ అత్యంత ప్రబలమైనప్పుడు, ఆమెను కుదిపేసినప్పుడు, సహించేశక్తి నశించినప్పుడు, ఆమే స్వయంగా బితాన్ వద్దకు వచ్చి బ్రతిమాలుతుంది ''పద, బితాన్! సంతబజారుకు వెళదాం అక్కడికి వెళితే కొంచెం తేలికపడతాను''.

సంతబజారు వైపు ప్రయాణీకులు సాగిపోతున్నారు. ఆ గుంపులో వారి మాటల్తో, అంతా అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆ అరుపులు, కేకలు, మేఘాల ఉరుములు, మెరుపుల్లా వున్నాయి. నానా అవస్థలు పడుతూ చాల గ్రామాలు, బస్తీలు, గుడిసెలు, దారులు దాటుకుంటూ వెళుతున్నారు ఈ ప్రాంతంలో వేరు వేరు చోట్ల వేరు వేరు దినాల్లో సంత బజారు జరుగుతుంది. అక్కడివెళ్లే గుంపులో ఎవరూ ఖాళీ చేతుల్తో వెళ్ళరు. కేవలం రూపాయలు తీసుకునే ఆ సంతకు వెళ్ళరు. అందరు కొనగలిగే, అమ్మగలిగే స్థితిలోనే వుంటారు. ఇంటికప్పులపైన, వసారాల్లో వేసిన కాయగూరలు, గుమ్మడికాయలు, సొరకాయలు, అరటిపళ్ళు, బెండకాయలు, వంకాయలు, చెరుకులు, మొక్కజొన్నకంకులు, ఎన్నో రకాల వస్తువులు నెత్తికెత్తుకుని వెళ్తారు. కొంతమంది చేతుల్లో కోళ్ళు వ్రేలాడుతుంటాయి. కొంతమంది నడుముకు చుట్టుకున్న గుడ్డలో గ్రుడ్లు తీసుకువెళ్తారు. ఒకరి నెత్తి మీది గంపలో నాటుకునే విత్తనాలుంటాయి. కొందరి గంపల్లో చేపలు, మరికొందరి గంపల్లో పెద్దవో, చిన్నవో తాబేళ్ళుంటాయి. ఇవేవీ లేకుంటే కనీసం చింతపండు, ఆవాలు లాంటివైనా వుంటాయి.

చిన్న చిన్న బస్తీలు, పట్టణాలనుంచి ఎండ్ల బండ్లలో సరుకులు నింపుకుని వ్యాపారులు ఇలాంటి సంతబజార్లకు వస్తుంటారు. రకరకాల చీరలు, బట్టలు, లుంగీలు, ధోవతులు, చొక్కాలు, గిల్టునగలు, గాజులు, రకరకాల తిండి గింజలు, మసాలాలు, పానీయాలు, పకోడీలు, జిలేబీ, ఇంకా రకరకాల మిఠాయిలు ఇలా ఎన్నో దుకాణాలు. కర్రకు వ్రేలాడదీసుకుని రకరకాల తిలకం బొట్లు అమ్ముతూ టోపీవాలాలు తిరుగుతూ వుంటారు. మర్రిచెట్టు నీడన మత్తులో ముంచెత్తే కల్లు, సారా కుండలు వుంటాయి. మర్రి ఆకులతో చేసిన దొనెల్లో కొలిచి సారాపోస్తూ వుంటారు. త్రాగుబోతులంతా మత్తులో తేలిపోతుంటారు.

కర్కశస్వరంతో గట్టిగా ఎవరో పాడుతున్నారు.

''ఒసే, నా రంగీ!
ఏం మంట లేపావో,
ఈ మంట ఎంతకూ చల్లారదుగా!''

సంతబజారులో గుంపును, త్రొక్కిసలాటను దాటి బితాన్ ఏటవాలుగానున్న మైదానంవైపు నడిచాడు. ఆ వైపు రకరకాల అడవి మొక్కలు, చెట్లు, వరుసగా పెరిగివున్నాయి. వాటి నీడన చుట్టూ ఒక మరుగులా వుంటుంది. అందుకనే అక్కడి దృశ్యాలు కనిపించవు. వాటినీడలోనే తమపురిటిశిశువుల్ని ఒళ్ళో పడుకోబెట్టుకుని మహిళలు గుంపులు గుంపులుగా కూచుని వున్నారు. ఆ ఏకాంత, ప్రశాంత నీడలోని మౌనాన్ని చీల్చుతూ ఎవరో పిల్లవాడు గట్టిగా ఏడుస్తున్నాడు. గడ్డితో కప్పిన అరుగు రాత్రి కురిసిన మంచు బిందువులు తెల్లవారినా ఇంకా ఆరిపోలేదు. అవి ఇంకా గడ్డిమొనల్లో పొదిగి వున్నాయి. అక్కడక్కడా రాతి శిలలు కూడా పడివున్నాయి. వాటి మధ్యలోనే ఒక చోట జుమ్‌లీ తాను విశ్రాంతిగా కూచోడానికి స్థలం ఏర్పాటు చేసుకుంది. చీరను సరి చేసుకుని కూచుంది. పాలతో తడిసిన బట్టలు స్థనాలకు అతుక్కుపోయి వున్నాయి. అతుక్కుపోయిన బట్టను తన పాలిండ్లపై నుంచి తొలగించింది. అక్కడ చేరినతల్లులంతా ఆశ్చర్యంగా చూడసాగారు. ''అరే, రామ, రామ! ఎన్ని పాలు? ఇన్ని పాలు నాకే వుంటే పదిమంది పిల్లలకి వూరికే పాలిచ్చే దాన్ని''.

బితాన్ కోపంగా, వేగంగా ముందుకు పరుగెత్తుకొచ్చాడు.

''ఎవరు? ఆ మాట అంది ఎవరు?''

నిశ్శబ్దం ఆవహించింది. ఎవరూ బదులు పలుకలేదు. మళ్లీ గర్జించాడు. ''ప్రతి పిల్లాడికి ఖచ్చితంగా అర్థరూపాయి ప్రకారం ఇవ్వాలి''.

చంటి పిల్లల తల్లులు అవాక్కయిపోయారు. ఎవరో ఒకరు సాహసించి అన్నారు ''ఇరవై ఐదు పైసలు మొదలు పెంచుతూ పెంచుతూ ముప్పై ఐదు పైసలు చేశావు. ఇప్పుడు అకస్మాత్తుగా అర్ధ రూపాయి ఎందుకంటున్నావ్? ఇంకా ఐదారు నెలలుపోనీ. తర్వాత మరో ఐదు పైసలు పెంచుదువు గానీ''.

కానీ బితాన్ నోట్లోంచి మాట అన్న తర్వాత మళ్ళీ వెనక్కి తీసుకోలేదు. ఠీవిగా నిలబడి అన్నాడు. ''ఎక్కువ అనుకున్న వారు వెళ్ళి పోవచ్చు. ఆవు పాలో, గేదెపాలో కొనుక్కోవచ్చు.'' ఒకతల్లి ఒక్కో అడుగు ముందుకేస్తూ ఎదురుగా వచ్చి నిలబడింది. రోగిష్టి దేహమామెది. ఆమె ఒడిలోని పిల్లవాడు మరీ రోగిష్టిలా వున్నాడు. సన్నగా, బలహీనంగావున్నాడు. ఏడుస్తుంటే వాడి ఏడుపు కూడా బయటికి వినిపించడం లేదు. ఆ రోగిష్టి పిల్లవాడి రోగిష్టి తల్లి బ్రతిమాలింది ''ఆవు, గేదెల పాలు మరీ ప్రియంగా వున్నాయన్నా! మా వద్ద అంత డబ్బు లేదు కదన్నా!''

ఆమె విన్నపం విన్న మిగిలిన తల్లులకు తమ కష్టం పెరగదని భరోసా కలిగింది. ఒకామె అంది, ''మమ్మల్ని ఆ దేవుడు ముందే చంపేశాడు. మా ఒళ్లో పిల్లల్ని వేశాడు గానీ, వారికి తాపడానికి మా గుండెల్లో పాలు ఇవ్వలేదు. పిల్లాడు పుట్టిన ఇరవైరోజులకే గుండెలు ఎండిపోయాయి''.

''అయితే డబ్బాపాలు కొనండి....''

''డబ్బా పాలు మరీ ప్రియం. శ్రేష్టమైనవి కూడా కాదు. పిల్లలకు బొత్తిగా పనికి రావు. శిశువులకు తల్లి పాలే సహజమైనవి. అందుకే భగవంతుడు తల్లులకు పాలిచ్చాడు. అవితాగితే పిల్లాడు ఆరోగ్యంగా, బలంగా వుంటాడు. వాడికి శక్తి వస్తుంది. తొందరగా పెరుగుతాడు కూడా. కానీ మేమెక్కడ ఇవ్వగలుగుతున్నాము పాలు. వారానికంతా కలిపి ఒక్కరోజే కదా! మిగిలిన ఆరురోజులు అన్నం గంజిలో బెల్లపురసం కలిపితాపుతున్నాము''.

ప్రియమనేది మీ ఒక్కరికే కాదు గదా! నాకు మరేపొలం, పుత్రా వ్యవసాయం లేదు. జుమ్‌లీ పొలాల్లోనో, ఫ్యాక్టరీల్లోనో కూలిపనికి వెళ్ళి డబ్బు సంపాదించగలదు. ఆమె తిండితిప్పలకూ డబ్బుకావాలి. మరేపనికీ వెళ్లకుండా ఇక్కడికివస్తోంది. మరి, డబ్బు ఎక్కడినుంచి వస్తుంది?కాబట్టి ఈరోజు మీరు అర్ధ రూపాయి ఇచ్చి తీరాలి. తప్పదు. మీకిష్టమైతేనే ముందుకు రండి.

పిల్లలకేకలు, అరుపులు వినిపిస్తున్నాయి. వాడిని వూరుకోబెట్టడానికి తన స్తన్యం మొనవాడినోటికి అందించి గుండెలకు హత్తుకుంది. ఆమె గుండెల్లోంచి ఒక్కపాలచుక్క కూడ రాకపోయే సరికి శిశువు ఇంకా గట్టిగా ఏడ్వసాగాడు. కాళ్ళు చేతులు విదిలించసాగాడు. శరీరమంతా నిక్కబొడచుకుని ఒళ్ళోంచి క్రింద పడాలనుకుంటున్నాడు.దిక్కుతోచని తల్లిచేతుల్లో నడుమును అటు, ఇటు వత్తుకుంటూ, ఏదో వెదకుతోంది. అలాంటి దారుణ స్థితిలో జుమ్‌లీ నిండైన రొమ్ముల్లోంచి పాలు చుక్కలు చుక్కలుగా ప్రవహించసాగింది. మెలితిప్పే వేదనతో ఆమె ముఖం మీద రేఖలు మారుతున్నాయి. ఏడుస్తున్న పిల్లవాడి తల్లి బితాన్ చేతిలో యాభైపైసలు నాణెం పెట్టగానే, ఆమె శిశువును పొదివి పట్టుకోడానికి తన చేతులు ముందుకుసాచింది. బాధతో మెలికలు తిరిగిపోతూ, శిశువును ఎంతో మమకారంతో తనఒడిలోకి లాక్కుంది. ఆమె స్థన్యం కొసభాగం నల్లని నేరేడుపండు రంగులో కఠినంగా వున్నా, నోటికి అందించగానే ఆశ్చర్యకరంగా పిల్లవాడు శాంతించాడు. గాఢమైన నిట్టూర్పువదలుతూ జుమ్‌లీ కూడ అకస్మాత్తుగా పరమానందాన్ని, ఊరటని పొంది కరుణామయిగా మారింది. పిల్లవాడు ఉత్సాహంగా పాలు జుర్రుకోసాగాడు. తన చిన్నారి చేతుల్లో జుమ్‌లీ రొమ్ముని గోళ్ళతో గిచ్చుతూ పట్టుకున్నాడు. జుమ్‌లీ కూడా కన్నతల్లిలా మమకారంతో తన ఒడిని నానాభంగిమల్లో తిప్పసాగింది. పిల్లవాడి మీద మమకారంతో ముద్దుల వర్షం కురి




ఇప్పుడిప్పుడే హిందీ టీవీ సీరియల్స్‌లో పైకొస్తున్న యువిక చౌదరికి అహంకారం జాస్తి అని ప్రచారం జరుగుతోంది. తలబిరుసుతనంతో వచ్చిన అవకాశాలన్నింటినీ కాలదన్నుకుంటోంది. కావ్యాంజలి సీరియల్‌లో ఒక వేషం వచ్చినట్టే వచ్చి మాయమైంది. సుభాష్‌ఘాయ్ నిర్మిస్తున్న సినిమాలో ఏకంగా హీరోయిన్ వేషమే ఎగిరిపోయింది. దీనికి కారణాలు అడిగితే –

" నా తత్వమే అంత. షూటింగ్‌లో బాయ్‌నికూడా నేను గౌరవిస్తాను. షూటింగ్ అయిపోతే ఎవరితోనూ కలివిడిగా వుండటం నాకిష్టముండదు. దీన్ని అహంకారం అనుకుంటారు. ఎవరేం అనుకున్నా ఐ డోంట్‌కేర్" అంటుంది.

పించింది. కళ్ళలోంచి దొర్లుతున్న కన్నీటిని కొంగుతో తుడుచుకుంది. వాడి నొసటి మీద వ్రేళ్ళతో నిమురుతూ గిలిగింతలు పెట్టింది. పాలు పీల్చుతున్న పిల్లవాడు పూర్తిగా సంతృప్తి చెంది కాళ్ళు చేతులు సడలించి చాపుకున్నాడు. నిశ్చింతగా, నిశ్చేష్టంగా, మిక్కిలి శాంతంగా వున్నాడు. తన రెండు కనురెప్పల్ని మూసుకున్నాడు. నిద్రలోకి ఒరిగిపోయాడు. శిశువును వాడితల్లికి అప్పగించి, జుమ్‌లీ మళ్ళీ మరో శిశువును తన ఒళ్ళోకి తీసుకోడానికి చేతులు ముందుకు సాచింది.

బితాన్ పిడికిట్లోకి మరో అర్ధరూపాయి చేరింది. సంత ముగిసే సమయం కావచ్చింది. మొదట్లో అక్కడవున్న తల్లుల గుంపు తగ్గిపోయింది. ఇప్పుడా ప్రదేశం ఖాళీ అయింది. జుమ్‌లీకి కూడ శరీరం తేలికయ్యింది. ఒళ్ళంతా హూనమయ్యింది కాళ్ళు, చేతులుసాచిపడుకోవాలనిపిస్తోంది. చెట్ల పొడవాటి నీడలుదూరంగా వ్యాపించి వున్నాయి. ఒక్క కునుకు తీయాలనుకుంటూ జుమ్‌లీ నిద్రపోయింది. ఈ మధ్యలో బితాన్ ఇంటికి కావలసిన అత్యవసరవస్తువులు కొనడానికి సంతలోకి వెళ్ళాడు. సంతముగిసే వేళలో వస్తువుల ధర అగ్గువగానే వుంటుంది. అయినా అగ్గువ సరుకును ఎక్కువ మోతాదులో కొనేంత శక్తి వారికి లేదు. వారు కేవలం ఈ ఒక్క సంత భరోసాతోనే వుండలేరు. వారంలోని ఏడురోజుల్లో ఏదో ఒక సంతలో జుమ్‌లీ పాలు అమ్ముకోవాలి. ఈ సంతలన్నిటిలోకి కోశాగావ్ సంత చాలా దూరం. ఆ సంత జరిగే రోజు తెల్లవారకముందే, ఇంకా రాత్రి మిగిలి వుండగానే లేచి, ఇంటినుంచి బయలుదేరాలి. సంత అయిపోగానే ఇంటికి తిరిగొచ్చేటప్పుడు కూడ రాత్రి ఎంతో ప్రొద్దుపోతుంది. అయినా వెళ్లకతప్పదు. దీనివల్లనే తిండికీ, బట్టకూ గడుస్తోంది. మనసుకు నచ్చిన వస్తువులు సమకూర్చుకునే వీలవుతోంది. కాపురం అలాగే కష్టాలలో లాక్కురావలసివస్తోంది. ఇంత కష్టపడుతుంటే గ్రామంలో ఎన్నో ఎత్తి పొడుపు మాటలు, పరుషపు మాటలు, అంటూనే వుంటారు.

''వర్షాలు కురవకుండానే వర్షాకాలం గడచిపోతోంది. మన వూరి నది అలాగే ఎండి పోయి వుంది. అయినా మీకు వచ్చిన కష్టమేముందిలే! నీళ్ళు లేకపోతే రైతులకు పంటలు పండకపోవచ్చు. తిండి లేక ఆకలి తో చావొచ్చు. అయినా మీకు మాత్రం ఏ ఇబ్బందీ వుండదులే! ప్రపంచంలో చిన్నపిల్లలకు కొదువలేదు. వారి సంఖ్య పెరుగుతూనే వుంది. సముద్రగర్భంలో దాగి వున్న అమృతానికి కొదువ లేదు''.

మనుషుల్లో ఇంత అసూయ ఎందుకుంటుందో ఆమెకింతవరకు బోధపడలేదు. తన బాధనీ, తన సంతాపాన్నీ, ఎవరూ సానుభూతితో అర్థం చేసుకునేందుకు ప్రయత్నించడం లేదు. మనుషులు పైపైన కనిపించేవే చూస్తారు. వారి సంతోషకరమైన జీవితాన్ని, వారికి వచ్చే రూపాయల గలగలలు విని జీవితంలోని ఆనందాన్ని అంచనా వేస్తారు.

''బితాన్ నిజంగా సాక్షాత్తూ దేవి అనుగ్రహం పొందాడు. పూర్వజన్మపుణ్యంలో సంపన్నంగా వున్నాడు. ఈ కాలానికి పుణ్యపురుషుడు.''

నిజానికి అతను పొయ్యిలోని బూడిదంతకూడా విలువలేని వాడు. ఏపనికీ పనికిరాడు. పుణ్యాత్ముడెలా అవుతాడు. పాపి, మహాపాపి! ఈ బితాన్. కానీ పైపైన గమనించే గ్రామస్థులు ఈ నిజాన్ని ఎలా అర్థంచేసుకోగలరు?

తన గర్భంలో మొదటిసారిగా బిడ్డరూపు దాల్చుకున్నప్పుడు జుమ్‌లీ ఆనందానికి హద్దు లేదు. తన ఎదిగిన పయోధరాల్ని చూసి, తనకు పుట్టబోయే బిడ్డ దృఢంగా, ఆరోగ్యంగా వుంటాడని ఆమె భావించింది. బితాన్ కూడ సంతోషంతో పొంగిపోయాడు. మితిమీరిన ఆనందంతో గంతులు వేశాడు. తాను ఒక బిడ్డకు తండ్రి కాబోతున్నానన్న వూహే అతనికి ఎంతో ఆనందాన్నిచ్చింది. అందరు తండ్రులవలె తాను కూడా తన కొడుకును భుజాలపై కెక్కించుకుని అన్ని చోట్ల తిప్పుతాడు. జుమ్‌లీ పాతబట్టలన్నీ చిన్న చిన్న ముక్కలుగా చించి భద్రపరచింది. రకరకాల చిన్నచిన్న దిండ్లు తయారుచేయించింది. ఊయెల తయారు చేసింది. కానీ ఐదో నెల పూర్తయ్యేసరికి ఆమె సుందర స్వప్నం రక్తపుముద్దగా మారి విచ్ఛిన్నమైపోయింది.

ఆమె బరువైన పాలిండ్లే ఈ ఆపదలన్నింటికి మూలమయ్యాయి. పాల చెరువా అన్నంత ఎక్కువ పాలు చేరాయి. ఆ పాలు చెరువు ప్రవహించేది గాకుండా, గడ్డకట్టి పేరుకుపోయింది. దానివల్ల రాత్రులంతా విపరీతమైన నొప్పికలిగేది. పగటిపూట పొరుగింటి కోడలు పాలిండ్లను అటు ఇటు వత్తుతూ ఎక్కువగానున్న పాలను వదిలించేది. కానీ రాత్రిళ్ళు అది కుదిరేది కాదు. అందుకని రాత్రిళ్ళు నొప్పి విపరీతంగా బాధపెట్టేది. కునుకు పట్టేది కాదు. ఈ బాధ రోజురోజుకు పెరగసాగింది. ఈ బాధను తట్టుకోలేక జుమ్‌లీ ఒకరోజు రాత్రి తన స్తన్యానికి రంధ్రం అయ్యేంతగా పెద్దముల్లుతో గుచ్చింది. దాంతో పాలన్నీ కారిపోతాయని ఆమె అనుకుంది. అయితే పాలకుబదులు రక్తం ధారగా ప్రవహించింది. ఎంత ప్రయత్నించినా రక్తం ఆగలేదు. అప్పుడు ఇరుగు పొరుగు వారు సలహా ఇచ్చారు. ''నారాయణపూర్‌లో జరిగే సంతకు మంచి అనుభవమున్న వైద్యుడు వస్తాడు. ఆయన అన్ని రోగాలకు మంచి వైద్యం చేస్తాడు. కాబట్టి, బితాన్! నువ్వు జుమ్‌లీని అక్కడికి తీసుకుపోయి చూపించు''.

నాలుగు ప్రక్కల నల్లని గుడ్డతో కట్టిన ఒక టెంటు లోపల వైద్యుడు జుమ్‌లీని నేల మీద పడుకోబెట్టాడు. ఆమెను పరీక్షిస్తున్న క్రమంలో ఎన్నో విషయాలు అడిగాడు. పొట్ట కిందభాగంలో చేయి వేసి అన్నాడు, ''చూడమ్మాయ్! నా దగ్గర సిగ్గుపడాల్సిన అవసరం లేదు. నేను నీ తండ్రిలాంటివాడిని'' ఆమె బరువైన పాలిండ్ల చుట్టూ చేతులు వేసి అక్కడక్కడా నొక్క సాగాడు. వ్రేళ్ళతో పాల చుక్కల్ని పరీక్షించాడు. బక్కెట్లోని నీటితో తన చేతుల్నిశుభ్రంగా కడిగాడు. బితాన్‌ను ప్రక్కకు తీసుకువెళ్ళి చెప్పాడు. ''ఈసారికి నీ కోరిక ప్రకారం ఔషధం ఇస్తున్నాను. కానీ ఈ అమ్మాయి మరోసారి గర్భవతి ఐతే మళ్ళీవచ్చి తప్పకుండా మందు తీసుకువెళ్ళు. ప్రస్తుతానికి నేనిచ్చిన మందుల్ని చెప్పిన రీతిలో ఇవ్వు. ఆ మలాం మందుని ఆమె పాలిండ్లపై పూతకు. గాయాలు త్వరగా నయం కావడానికి. ఇక డబ్బిచ్చి నువ్వు వెళ్ళచ్చు''.

''కానీ పాలు ఎక్కువగా పడుతున్న ఆమె జబ్బుకు ఏం చేయాలి? అందువల్లనే ఆమెకు ఇంత బాధ కలుగుతోంది''.

ముఖం మీద అర్థవంతమైన చిరునవ్వుతో వైద్యుడన్నాడు ''ఇరుగుపొరుగు ఇళ్ళలోని పిల్లలకు తాపించండి''.

ఒక వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచన తనకు తెలీకుండానే బితాన్ మెదడులో కలిగించాడు వైద్యుడు. తర్వాత బితాన్ అదే సంతలో ఇద్దరు, ముగ్గురు పాలులేని చిన్నపిల్లల తల్లుల్ని గుమికూడేట్టు చేశాడు. జుమ్‌లీ ఆ పిల్లలకి కడుపు నిండా పాలు తాపించింది. కానీ ఆ రోజు పాలుతాపించినందుకు బితాన్ డబ్బేమీ తీసుకోకపోవడం విశేషం.

ఆ తర్వాత మరోచోట జరిగిన సంతలో, జుమ్‌లీ పిల్లలకు తాపించిన పాలకు డబ్బు వసూలు చేయడటం మొదలైంది. ప్రతి పిల్లవాడికి తాగించిన పాలకీ నాలుగణాలు వసూలు చేశాడు. అప్పటి నుంచే వ్యాపారం మొదలైంది. ఒక సంత నుంచి మరో సంతకు ఈ తంతు సాగిపోతోంది. సంతముగిసే వేళకు బితాన్ చక్కర్లు కొట్టి జుమ్‌లీ వద్దకు తిరిగొచ్చేవాడు. జుమ్‌లీ చేతికి ఒకమూట అందించేవాడు. మరో చేతికి వెడల్పాటి మర్రి ఆకుల దోనె అందిస్తూ అన్నాడు. ''ఇక నువ్వు నా కోసం ఎదురు చూడకు త్వరగా ఇంటికి వెళ్ళు''.

ఇక బితాన్ త్రాగుబోతుల గుంపులో చేరిపోతాడని జుమ్‌లీకి తెలుసు. అక్కడ అతనునాటుసారా త్రాగుతాడనీ తెలుసు. ఇష్టమొచ్చిన రీతిలో జల్సాలు చేసుకుని ఏ అర్ధరాత్రికో ఇంటికి తిరిగివస్తాడు. ఒకవేళ పేకాటలో డబ్బు గెలిచాడంటే మసాలా మాంసం తీసుకువస్తాడు. ఓడిపోతే తిరిగొచ్చి చెడ్డ చెడ్డ తిట్లతో ఇల్లుపీకి పందిరేస్తాడు.

ఇప్పుడు బితాన్ తిరిగి వస్తూ తన పిడికిట్లోని ఆకుల దోనెలో మడిచి తీసుకువచ్చిన ప్రత్యేకమైన వస్తువేదో జుమ్‌లీకి బాగా తెలుసు. తనను ప్రసన్నం చేసుకోడానికి సంత ముగిసే ఆఖరిక్షణంలో తన కోసం కొని తెస్తాడు. ఎందుకని తెస్తాడు? ఆ రహస్యం కూడా జుమ్‌లీకి తెలుసు. తనకి అన్నిటికంటె ఎక్కువ ఇష్టమైన వస్తువదే. దోనె తెరవగానే బెల్లంతో తయారుచేసిన రెండు పెద్దపెద్ద జిలేబీలు

ఇప్పుడు బితాన్ తిరిగి వస్తూ తన పిడికిట్లోని ఆకుల దోనెలో మడిచి తీసుకువచ్చిన ప్రత్యేకమైన వస్తువేదో జుమ్‌లీకి బాగా తెలుసు. తనను ప్రసన్నం చేసుకోడానికి సంత ముగిసే ఆఖరిక్షణంలో తనకోసం కొని తెస్తాడు. ఎందుకని తెస్తాడు? ఆ రహస్యం కూడా జుమ్‌లీకి తెలుసు. తనకి అన్నిటికంటె ఎక్కువ ఇష్టమైన వస్తువదే.

కళ్ళ ఎదుట మెరుస్తున్నాయి. వాటి మత్తు గొలిపే సువాసనలు జుమ్లీ ముక్కుల్ని పరవశింపజేస్తున్నాయి. దొన్నెలోంచి కారుతున్న రసం క్రిందపడక ముందే జుమ్లీ తన నాలుకతో నాకింది. తర్వాత తాజా జిలేబీని పళ్ళతో పట్టుకుని అందులోని రసం పీల్చింది. చిన్నారి పాపలు తన పాలిండ్లలోని పాలు జుర్రుకున్నట్లు ఆ క్షణంలో ఆమె బరువైన పాలిండ్ల భారం మెల్లమెల్లగా తేలికైనట్లనిపిస్తుంది.

ఈ ప్రత్యేక క్షణమే జుమ్లీకి అత్యంత ఆనందకరమైన మనసుకు నచ్చేక్షణం. జిలేబీ రసం పీలుస్తూ, ఆకులపై నున్న రసం నాకుతూ, ఒక్కో అడుగు ముందుకేస్తూ కాలిబాటన బయలు దేరింది. కాలిబాట చుట్టూ కొండలు, అడవులనీడలు, చీకట్లో చిన్న గుట్టల్ని దాటుకుంటూ, వాటి దిగువన వెళుతున్న ఎద్దులు, ఆవులూ, గేదెల మందలు తమ మెడల్లో గంటలు ధ్వనులు ప్రతిధ్వనిస్తుండగా దిగిపోతున్నాయి. కాలిబాటలో మైదానంలో ఆడుతూ, గంతులేస్తూ, అల్లరి చేస్తున్న పిల్లల అరుపులు ఎంతో తియ్యగా వుంటాయి. నదీతీరంలో ఎండిన చెట్టుకొమ్మ మీద కూచున్న రంగురంగుల పక్షి మనసును దోచుకుంటోంది.


నదీ మధ్య ప్రవాహంలో నడుస్తూ వచ్చి జుమ్లీ నిశ్చలంగా, స్థిరంగా, దృఢంగా నిలబడింది. ఆమె రెండు కాళ్ళ మధ్యలోంచి నీరు కలకల ధ్వనితో వేగంగా ప్రవహిస్తోంది. నిర్మలమైన నీరు తన చేతుల్తో నింపుకుని ముఖం మీద చల్లుకుంది. దోసిళ్ల కొద్దీనీటిని తన చేతుల్తో నింపుకుని ముఖం మీద చల్లుకుంది. తడిసిన బట్టల్లో ఒళ్ళు దాచుకునే ప్రయత్నంలో పాలిండ్లు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పుడామె కళ్ళలో ఏదో భావావేశం ఉప్పొంగింది. అందులో ఒక అద్భుత స్వప్నం మెరిసింది. ప్రశాంత ఏకాంతం, స్తబ్ధత నిండిన చీకట్లో కూచుని ఒళ్ళో వున్న నవజాత శిశువును తన పాలిండ్లకు దగ్గరగా తీసుకుని, హృదయానికి హత్తుకుని పాలు తాగిస్తోంది. ఎంతోసన్నని స్వరంతో నిద్రను పిలుస్తూ జోల పాట ఆ శిశువు చెవుల్లో వినిపిస్తోంది.

జుమ్లీకి హృదయ విదారకమైన ఏడుపొచ్చింది. అలాంటి కలల్ని ఆమె ఎన్నిసార్లు కన్నదో. కానీ ఆ కలలు ఎప్పుడూ అసంపూర్తిగానే ఆగిపోయేవి. ఆమె మనసులోని కోరిక ఎన్నటికీ నెరవేరలేదు. ఒకసారి కాదు. ఎన్నోసార్లు ఆమె గర్భవతి అయింది. కాన్పు బాధనుంచి విముక్తి పొందడానికి ప్రతిసారీ బితాన్ వైద్యుని వద్దనుంచి ఎన్నో మూలికలు, ఆకులు మొదలైన ఔషధాలు తెచ్చి తినిపించాడు. ఎంతో ఘాటైన ఔషధాల్ని తేనెలో కలిపి తినేది జుమ్లీ. కానీ అంతకుముందే జిగటగా నీరు, రక్తం ధారగా కారుతూ ఐదుసార్లూ గర్భంలోని శిశువు మరణించాడు.

ఎంత మంది పిల్లలకు తాపినా పాలు మాత్రం ఎండిపోయేవి కావు. తన గుండెల్లోని పాలు పరాయి శిశువులకు తాగించడమే ఇప్పుడు తన పనిగా మారింది జుమ్లీకి. అలాంటి పరిస్థితిలో బితాన్ చెప్పేది కూడ సబబుగానే అనిపిస్తుంది. ''నిజంగా తనని రాక్షసుడే సృష్టించాడు. ఎందుకంటె రాక్షసులకు పిల్లలుండరనీ, గర్భం దాల్చినా జీవించారనీ ప్రపంచంలో ప్రతి వ్యక్తికీ తెలుసు.

'భదువాశాల్'లో సంత వచ్చే వారం జరుగుతుంది. అక్కడ పెద్దపెద్ద టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. రామ్‌పూర్ పట్టణంనుంచి ప్రభుత్వ డాక్టర్లు వస్తారు. ఆ శిబిరంలో శాస్త్రీయ పద్ధతుల్లో కావాలనుకున్న వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారు. ఇలాంటి ఆపరేషన్ చేయించుకున్నవారికి ఏ మాత్రం నొప్పి వుండదు. ఎలాంటి కష్టము లేకుండా నే ఎంతో సులువుగా ఆపరేషన్ చేయించుకుని తమ ఇళ్ళకు వెళ్ళవచ్చు. ఈ ఆపరేషన్‌కు డాక్టరు ఫీజుగానీ, ఇతర ఖర్చు గానీ ఒక్క రూపాయి కూడ ఇవ్వనవసరం లేదు. ఆపరేషన్ చేయించుకున్న ప్రతివ్యక్తికీ ఇరవైరూపాయల నగదు బహుమతి ఇవ్వబడుతుంది'' వారంరోజుల ముందుగానే ప్రభుత్వ ఉద్యోగి లౌడుస్పీకరులో అరుస్తూ సమాచారం వినిపించాడు.

ఆ సమాచారం వినిన జుమ్లీ సంతోషంతో పొంగిపోయింది. ఆమెకు తన సమస్యకు పరిష్కారం దొరికింది. గర్భం నిలిచి ప్రసవించే పరిస్థితి లేకుంటే పాలు వాటంతట అవే ఎండి పోతాయి. తానునుభవిస్తున్న నరక యాతన నుంచి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది. ఆమె బితాన్‌కు నచ్చ జెప్పింది.



## మోసం చేశారు

టీవీ ఫీల్డ్‌లో కూడా రాజకీయాలు పెరిగిపోయాయి. కైనాజ్ పర్వేజ్ అందమైన నటి. ఒళ్ళు దాచుకోవడమే తెలియదు. అందాలెన్ని ఆరబోసినా ఆమెని 'ఫాల్గి' సీరియల్‌లోంచి తొలగించారు. ఒకవైపు ఆమెతో షూటింగ్ చేస్తూనే ఇంకోవైపు కొత్తనటికోసం వెతికి మరీ తెచ్చుకున్నారు. అగ్రిమెంట్ ప్రకారం నెలరోజుల ముందే నోటీస్ ఇవ్వాల్సి వున్నప్పటికీ ఆ ఫార్మాలిటీస్ పాటించలేదు. సినివిస్టా సంస్థను కైనాజ్ బండబూతులు తిడుతోంది.

''నాకు లీడింగ్ రోల్ ఇస్తామని, పబ్లిసిటీలో ప్రముఖంగా చూపిస్తామని ప్రామిస్ చేసి చివరికి నన్ను మోసం చేశారు. డబ్బులు కూడా సరిగా ఇవ్వలేదు. ఇంకా సగం పేమెంట్ ఇవ్వాల్సి వుంది'' అని గోడుగోడు మంటోంది. సినిమా లక్షణాలని టీవీ ఫీల్డ్ కూడా పుణికి పుచ్చుకుంటోంది.

"మనకు పిల్లలు కలిగే అదృష్టం రాసి పెట్టలేదు. చూశాం కదా! అంత పెద్ద పేరున్న వైద్యుడిచ్చిన మందులు మాకులు ఎన్ని తిన్నా కూడ నా గర్భం నిలబడలేదు. ఏమీ ప్రయోజనం కలుగలేదు. అనవసరంగా ఆ ఘాటైన చేదుమందులు తిని తిని నోటికి రుచే తెలియటం లేదు. కాబట్టి సంతానం కావాలనే కోరికకి స్వస్తి చెప్పేసెయ్యి. నువ్వీ ప్రభుత్వ శిబిరంలో ఆపరేషన్ చేయించుకో".

బితాన్ కోపంతో మండిపడ్డాడు. "ఖబర్దార్! ఉదయాన్నే సంతకు బయలుదేరే సమయంలో ఇలాంటి అపశకునపు మాటలు మాట్లాడవద్దు. ఇలాంటి శిబిరాలు మనలాంటి వారికి అవసరమే లేదు. తమ కన్న పిల్లల్ని పోషించుకోలేని వారికి ఇలాంటి శిబిరాలు అవసరం. ఒకరి తర్వాత ఒకర్ని కంటూ పోతారు. వారికి తిండీ, బట్టలూ, ఇతర అవసరాలు తీర్చలేరు. అలాంటి పనిలేని వారికోసం ఈ కుటుంబ నియంత్రణ శిబిరాలు ఏర్పాటు చేశారు. మనలాంటి వారికి వీటితోపనిలేదు".

"నా మీద నీ మనసులో ఏమాత్రం జాలీ, దయా లేదా బితాన్?"

"నువ్వేమంటున్నావే? నేను ఈ సంత నుంచి ఆ సంతకు ఇలా బొంగరంలా తిరుగుతున్నది నీ మేలు కోసమే గదా? నీ శరీరానికి, నీ మనసుకి వూరట కలగాలనేకదా! దానివల్ల కొంత డబ్బు సమకూరుతోంది. నీ శరీరానికి సుఖంగా వుంటోంది.నీకు తెలుసా? మరో ఏడు వందల రూపాయలు సమకూరితే,వెంటనే నేనొక పొలం కొంటాను. ఓహ్! ఏ పొలం! నది గట్టున సారవంతమైన, శ్రేష్టమైన భూమి. ఆ పొలంలో పంటని స్వయంగా నీ చేతుల్తోనే ఇంటికి తీసుకువస్తావు. ఆ పొలంలో పంటే రకరకాల ధాన్యం సంచుల్లో నింపి ఇంట్లో వుంచుతావు".

"ఆపరేషన్‌కీ, వీటికీ ఏమిటి సంబంధం?"

"ఆపరేషన్‌కి సంబంధమెందుకు లేదు. పొలం, వ్యవసాయం వుంటేనే శారీరకంగా ఎంత కష్టపడాలి. అందుకని నేను చలాకీగా, ఆరోగ్యంగా, బలంగా వుండాలి. ఆపరేషన్ చేయించుకుంటే నేను ఏపనీ చేయడానికి పనికిరాను".

"ఈ కుంటిసాకులు చెప్పొద్దు నా మాట విను. వెళ్ళి ఆపరేషన్ చేయించుకో". జుమ్‌లీ సలహా బితాన్‌కు ఏ మాత్రం నచ్చలేదు. దాని ఫలితంగా ఇద్దరికీ వాదోపవాదాలు పెరిగాయి. జుమ్‌లీ మొండిగా పట్టుబట్టింది. బితాన్ కోపంతో మండి పడ్డాడు. బితాన్ జుమ్‌లీ జుట్టు పట్టుకుని లాగుతూ ఆమెను బయటకు ఈడ్చుకు వచ్చాడు. ఆమె వీపు మీద బలంగా గుద్దాడు.

కర్ర తీసుకుని జుమ్‌లీ కూడా బితాన్‌ను కొట్టడానికి పరుగెత్తింది. వారి అరుపులు, కేకలు, కొట్టుకోవటాలు చూసి ఇరుగుపొరుగు వారు గుమిగూడారు. ఇద్దరి వాదనలు విన్న తర్వాత వారంతా మూకుమ్మడిగా తీర్పు చెప్పారు.

"జుమ్‌లీ అన్ని విధాలా ఎంతో మంచి సలహా ఇచ్చింది. కాబట్టి బితాన్! నువ్వు ఆమె సలహా ప్రకారం నడచుకో!"

వారి సలహా విని బితాన్ మరింత ఉద్రేకపడ్డాడు. "పిల్లలు పుట్టకుండా నేనెందుకు ఆపరేషన్ చేయించుకోవాలి? ఒక్క కొడుకు కావాలనే కోరిక నాకుండదా? చిన్నారి శిశువుకి తండ్రిని కావాలని నా మనసులో వుండదా?"

"నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో. ఇది మీ స్వంత కుటుంబ వ్యవహారం మీ సమస్యని మీరే స్వయంగా పరిష్కరించుకోండి" అంటూ ఇరుగుపొరుగు, అతని ప్రవర్తనకు, తమ సలహాను పెడచెవిన పెట్టినందుకు, బాధపడుతూ వెళ్ళిపోయారు.

జుమ్‌లీ చేయిపట్టుకుని దగ్గరగా లాక్కుని బితాన్ బ్రతిమాలుతూ అన్నాడు "చూడు, ఇప్పటికే చాలపొద్దెక్కింది. చాల ఆలస్యమైంది. త్వరగా బయల్దేరు".

సంతకి చేరుకోగానే ఇద్దరూ తమతమ పనుల్లో మునిగిపోయారు. బితాన్ సంపాదన డబ్బు లెక్కపెట్టుకోసాగాడు. జుమ్‌లీ తన పాలిండ్ల బరువు తేలికపరచుకుంటోంది. శిశువుల తల్లులు ఒక్కొక్కరుగా సంతలోని గుంపులో కలిసిపోతున్నారు. మధ్యాన్నమయ్యేసరికి సూర్యుడు సరిగ్గా నడినెత్తిమీదకు వచ్చాడు. తీరిక చేసుకుని జుమ్‌లీ కొంచెం సేపు చెట్టు నీడన విశ్రాంతి తీసుకుంటోంది. మెల్లమెల్లగా వీచే గాలికి చెట్ల ఆకులు కదులుతున్నాయి. చెట్ల ఆకుల సందుల్లోంచి సూర్య కిరణాలు దోబూచులాడుతున్నాయి.

"ప్రకటన విన్నావా నువ్వు? ఎంతోమంది మగవారు ఆపరేషన్ చేయించుకోగానే, ఎంతో ప్రశాంతంగా ఇళ్ళకు నడిచి వెళ్ళడం నీ కళ్ళతో నువ్వే చూశావే. నువ్వు భయపడవద్దు. నిస్సంకోచంగా నువ్వు శిబిరానికి వెళ్ళు. ఇలాంటి సువర్ణావకాశం మళ్ళీ దొరకదు"

మైక్‌లో ప్రభుత్వ ఉద్యోగి కేకలు విని జుమ్‌లీకి నిద్రమత్తు వదిలింది. "ఇంక త్వర త్వరగా ముందుకు కదలండి సోదరులారా! సమయం తక్కువగా వుంది నాలుగు గంటలకు ఆపరేషన్లు ఆపేస్తారు. డాక్టర్లు వెళ్ళిపోతారు".

అపుడు జుమ్‌లీ బితాన్‌ని మళ్ళీ ప్రత్యేకంగా బ్రతిమాలుకుంది. "ప్రకటన విన్నావా నువ్వు? ఎంతోమంది మగవారు ఆపరేషన్ చేయించుకోగానే, ఎంతో ప్రశాంతంగా ఇళ్ళకు నడిచి వెళ్ళడం నీ కళ్ళతో నువ్వే చూశావే. నువ్వు భయపడవద్దు. నిస్సంకోచంగా నువ్వు శిబిరానికి వెళ్ళు. ఇలాంటి సువర్ణావకాశం మళ్ళీ దొరకదు".

నానారకాల భావాలతో బితాన్ కళ్ళు మసకబారాయి. కొంచెం సేపటి తర్వాత భయంతో కేకలు వేశాడు, "నేను గమనిస్తున్నాను. ఆకలితో చావాలనే కోరిక నీలో పెరిగిపోతోంది. అనవసరపు మాటలు ఆపి, నువ్వింక త్వరగా ఇంటికి బయలుదేరు". తర్వాత అతను కాళ్ళు శబ్దం చేస్తూ సంతలోకి వెళ్ళిపోయాడు.

తాను నిలబడిన చోటే భూమికి అతుక్కుపోయినట్లనిపించింది జుమ్‌లీకి. తన యజమాని నోటి నుంచి వచ్చేవి మాటలు కావు. అగ్నికణాలు. కాని దానివల్ల జరిగేదేముంది? అతని హృదయాంతరాళంలో జుమ్లీ పట్ల ఎంతో ప్రేమ, జాలి, దయ నిండి వున్నాయి. అతను తిరిగొచ్చే వరకు ఆమె ఆ చింత చెట్టు నీడలోనే నిలబడి ఎదురుచూస్తోంది.

కానీ, తాను చూస్తున్నదేమిటి? బితాన్ కుటుంబ నియంత్రణ శిబిరంలోకి వెళ్ళకుండా తనవైపే వస్తున్నాడు. శిబిరం వెనకబడిపోయింది. శిబిరాన్ని దాటుకుని అతనెక్కడికి వెళుతున్నాడు? శిబిరంలోకి వెళ్ళి ఆపరేషన్ చేయించుకోడానికి బదులు బితాన్ పేకాట రాయుళ్ళ అడ్డాలో చేరిపోయాడు. మనసులో ఒక్కోసారిగా పొంగి వచ్చిన అసహ్యం తో వాంతికి వచ్చినట్లైంది. తన సలహాను పెడచెవిన బెట్టి బితాన్ తన హృదయాన్ని గాయపరచాడు. ఆ బాధకు జుమ్‌లీ మనసు తల్లడిల్లిపోయింది. ప్రతి రోజు మాదిరి సంతముగిసే ఆఖరి క్షణాల్లో, ఆకుల దొనెలో తీసుకువచ్చే జిలేబీకోసం ఎదురు చూసే ఓపిక నశించింది. ఆమె అక్కడ ఒక్క క్షణం కూడ నిలబడలేకపోయింది.

కొన్ని రోజులుగా జుమ్‌లీ మనసు మనసులో లేదు. సంయమనం లేని, నియంత్రణలేని, చింతాక్రాంతమైన మనసులో రకరకాల చెడు ఆలోచనలు ముసురు కోసాగాయి. అర్ధరాత్రి గడచేటప్పటికి ఆమెలో దారుణమైన వేదన పుట్టుకొచ్చేది. అది ఏరూపంలోనో బహిర్గతమయ్యేది కాదు. కానీ లోలోపలే ఆమెను చిత్తుచేసి మెలికలు తిప్పుతోంది. అసహనీయమైన బాధతో తల్లడిల్లే వేళలో ఆమె ఒంటరిదౌతోంది. ఈ మధ్య బితాన్ ఆమె దగ్గరగా రావటమే లేదు. ఎక్కడో వేరుగా రాత్రి గడుపుతున్నాడు. ఏదో సాకులు చెబుతున్నాడు.

ఆ రోజు ప్రసిద్ధిగాంచిన నారాయణ్‌పూర్ సంత జరుగబోతోంది. అది చాల దూరమైనందున అక్కడికి చేరుకోడానికి తెల్లవారుఝామునే బయలుదేరాల్సివుంటుంది. అక్కడికి చేరేటప్పటికే అలసటతో ఒళ్ళు హూనమైపోతుంది. అలసట నుంచి తేరుకోడానికి కొంత సేపు విశ్రాంతి తీసుకోవాల్సి వుంటుంది. మధ్యాహ్నం వరకు తల్లులు, వారి శిశువుల గుంపు వుంటుంది. సంఖ్య ఎక్కువ కావటంతో జుమ్‌లీ అంతమంది పిల్లల్ని సర్దుకోలేకపోతోంది. అంతేగాక ఈమధ్య పాలు తగ్గుముఖం పట్టాయి. ఆమె శరీరంలో మార్పు వస్తోంది. పాలు ఎండిపోవడం మొదలయ్యింది. సంపాదన కోసం విధిలేకనే అయినా, ఇంతకాలంగా ఆమె పాలు తాగే చిన్నపిల్లల సేవలో తన ఒడిని అర్పిస్తోంది. పాలిండ్ల అమృతధారల వైపు చిన్నారి పాపల్ని లాక్కుని హృదయానికి హత్తుకునేది. కానీ ఇప్పుడు అది కూడ బ్రతుకు తెరువు కోసమన్నట్లు మారుతోంది. ఒక శిశువు పూర్తిగా తాగకుండానే వాణ్ణి వేరు చేసి మరో శిశువు కోసం చేతులు సాచుతోంది. తాగుతుండగానే వేరు చేయడం వలన, అమృతధారలు అకస్మాత్తుగా ఆగిపోవటంతో శిశువు వెక్కిళ్ళు పెడుతూ ఏడ్వసాగాడు. తల్లులు బాధపడుతూ

ఫిర్యాదు చేయసాగారు. "పిల్లవాడికింకా నిద్ర పట్ట లేదు. సంతృప్తిగా పాలు తాగానైనా లేదు. ఇంకా వాడు పాలు తాగాలనుకుంటున్నా, అంతలోనే...."

వారు ఫిర్యాదు చేస్తే చేయనీ అప్పటికే జుమ్‌లీ మరోపిల్లవాణ్ణి తనొడిలోకి తీసుకుంది. కానీ ఈ రోజు ఆమె తన ఒడినిరకరకాల భంగిమల్లో తిప్ప టంలేదు. చిన్నారి శిశువును ప్రేమగా ముద్దాడటం లేదు. ఆ క్షణం ఆమె సంతలోని గుంపు వైపు, దూరంగా వున కొండచరియల మైదానం వైపు రెప్ప లార్పక చూస్తోంది. ఆ వైపు ఆమె అదే పనిగా ఏం చూస్తోంది? దేనికోసం వెదకుతోంది? ఎవరికి తెలుసు? మనసెక్కడో పోగొట్టుకున్నదానిలా,తన పనిపట్ల నిరాసక్తంగా వుండటం చూసి తల్లులు తల్ల డిల్లుతూ కోపంగా అన్నారు, "ఓ జుమ్‌లీ! పిల్లాడికి పాలు సరిగా తాపు. మేము డబ్బులేమో పూర్తిగానే ఇచ్చాం కదా!"

సిగ్గుపడుతూ జుమ్‌లీ వారి మీద విరుచుకుప డింది. "సరిగా తాపాలా?ఇంత వరకు తాపలేదా. ఎక్కడ చూస్తున్నావ్ నువ్వు? నా క్కొంచెం చెప్పు. బలే చూసిందానివి పాపం! ఇలా చూడు పిల్లాడు పూర్తి నిద్రలోకి జారుకున్నాడు. కడుపునిండా పాలు తాగందే పిల్లాడు ఇలా నిద్రపోతాడా? చెప్పు. నువ్వే చెప్పుమరి?"

ఒక్క ఊపులోనే బితాన్ ఆమె దగ్గరకు పరుగెత్తు కొచ్చాడు. జుమ్‌లీ ఎందుకంత కోపగించుకుంది? ఆమె కొచ్చిన ఇబ్బంది ఏమిటి? విషయం తెలుసుకో డానికి అతనామెను అనునయంగా అడిగాడు. అతని మీద కూడా జుమ్‌లీ విరుచుకుపడింది. అతన్ని గద్దిస్తూ అంది. "నువ్వీ ఆడవాళ్ళ మధ్య కెందుకొచ్చావ్? వెళ్ళు అలా ప్రక్కకు వెళ్ళు".

మధ్యాహ్నం కావడానికి ముందే ఈ రోజు జుమ్‌లీ లేచింది. బితాన్ ఇంకాచెట్టు క్రింద నీడలో కూచుని ఎదురుచూస్తున్నాడు. అక్కడి నుంచి కదల టంలేదు. అసలు విషయం ఏమంటే ఇంకా ఎంతో సమయం వుంది. తమ శిశువుల్ని తీసుకుని తల్లులు ఇంకా వచ్చే అవకాశముంది. వారికి కూడ జుమ్‌లీ పాలుతాగిస్తే ఇంకా మంచి ఆదాయం రావచ్చని అతని ఆశ. అప్పుడే జుమ్‌లీ బితాన్‌ను కేకేసింది. "బితాన్! లేచిరా. ఇలా దగ్గరకురా నాతో పాటు అక్కడి వరకు రా".

"ఎక్కడికి?"

"వైద్యుని వద్దకు"

"ఎందుకు జుమ్‌లీ? నీకు ప్రత్యేకంగా ఏమైనా ఇబ్బందిగావుందా?

"లేదు"

"అలాంటప్పుడు వైద్యుని వద్దకు వెళ్ళి అనవస రంగా రెండు రూపాయలు ఖర్చు చేయడమెం దుకు?"

అతని మాటలకు జుమ్‌లీ బదులివ్వలేదు. జుమ్ లీని వెంటతీసుకుని బితాన్ రోగుల మధ్య గుంపులో కూచున్నాడు. ఈరోజు జుమ్‌లీ చేష్టలు, పనులు, అతనికి చికాకు కలిగిస్తున్నాయి. అతను లోలోపలే ఆమె పట్ల కోపంగా వున్నాడు. నాటుసారా తాగడా నికి అతనికి వేళ కావచ్చింది. వైద్యుని కోసం జుమ్‌లీ తన నిక్కడికి పిలుచుకురాకుంటే, తానిప్పటికే సారా కొట్టు వద్ద చిత్తుగా తాగి పడిపోయి వుండేవాడు. చాలసేపటి తర్వాత జుమ్‌లీకి పిలుపు వచ్చింది.

ఆమె మళ్ళీ అదేనల్లని తెరలు కట్టిన డేరాలోకి వెళ్ళింది. నేల మీద పరచిన చాపమీద నిటారుగా పడుకుంది. మళ్ళీ అదేతంతు కొనసాగింది పొలిండ్ల పైన, పొట్ట క్రింది భాగాన చేతులతో వైద్యుడు పరీ క్షించాడు. అంతా అయిన తర్వాత వైద్యుడు గాఢంగా నిట్టూర్చాడు. తర్వాత ఆమె నడిగాడు.

"ఎన్ని నెలలైంది?"

"మూడు నెలలు"

"ఎన్నోసారిది?"

"ఏడోసారి"

"హు!!"

"వైద్యుల సామీ! నీ కాళ్ళు పట్టుకుంటాను. కనీసం ఈసారైనా మంచి, గుణమైన మందివ్వండి. ఈసారైనా జీవంతో వున్న శిశువుకు జన్మనిచ్చేట్లు చూడండి".

"అదింక జరుగదు తల్లీ! నీ శరీరం లోపలి నరా లన్నీ సడలి పోయాయి. బలహీనమయ్యాయి. గర్భాన్ని మోయడానికి కావలసిన గట్టిదనం ఇప్పుడు వాటికి లేదు. కాబట్టి నువ్వెప్పటికీ సజీ వంగా వున్న సంతానానికి జన్మనివ్వలేవు". తర్వాత వైద్యులు డేరాలోంచి బయటకు వచ్చి అక్కడ వున్న రోగుల మధ్య నిలబడ్డాడు.

జుమ్‌లీ పిచ్చిదానిలా కేకలు వేయసాగింది.

"నీ మూలికలు, మందులు అన్నీ నకిలీవి. అంతా మోసం, వ్యర్థం. అందులో గుణమిచ్చేదేదీ లేదు. అంతాగడ్డి. మట్టితో సమానం. అంతా బూడిద. నువ్వు మహా మోసకారివి. గజదొంగవి. అమాయక ప్రజల్ని మోసగించి డబ్బు సంపాదిస్తు న్నావు".

"అమ్మాయ్, నోర్ముయ్యి! ఇంకో మాట కూడా మాట్లాడకు".

"ఎందుకు నోరు మూసుకోవాలి? నీ మందులు తిన్నందువల్లే నా గర్భంలో రూపు దాల్చిన ఐదు గురు పిల్లలు చచ్చిపోయారు. ఒక్కరు కూడా సజీ వంగా పుట్టలేకపోయారు. ఇంకా నన్ను నువ్వు నోరు ముయ్యమని...."

"నీ సంతానం ఎలా జీవిస్తుంది? నీ మొగుడు, నీ గర్భాన్నీ, గర్భంలో పెరుగుతున్న జీవిని నాశనం చేయడానికే, గర్భస్రావానికే ఔషధాలు తీసుకు వెళుతూ వచ్చాడు. గర్భం నిలవడానికి, శిశువు సజీ వంగా పుట్టడానికీ కావలసిన శక్తినిచ్చే ఔషధం అత నెప్పుడూ కొనలేదు. నీకు నమ్మకం లేకపోతే వాడినే అడుగు".

వైద్యుని మాటలు విని జుమ్‌లీ కొయ్యబారిపో యింది. ఆమెకు నోట మాటరాలేదు. తేరుకోగానే బితాన్‌కోసం నాలుగు దిక్కులా వెతకసాగింది.

అక్కడ కూర్చున్న రోగులంతా ఆమె పట్ల జాలి పడ్డారు. వారినుంచీ, వారి చూపుల నుంచీ, తప్పించుకోడానికి ఆమె అక్కడి నుంచి బయటపడి కొండల్లోని అడవి వైపు దారి తీసింది. అక్కడ మోదుగ చెట్ల దట్టమైన అడవుల్లో చీకట్లు క్రమ్ముకు న్నాయి. ఆ నల్లని చీకట్లు నిండిన అడవిలో ఆమె ముఖం దాచుకుని చాలాసేపు వుండిపోయింది. సంతలో ఏర్పాటుచేసిన దుకాణాల గుడిసెలన్నీ ఖాళీ అయిపోయాయి. సర్వత్రా నిశ్శబ్దం వ్యాపిం చింది. కేవలం ఆమె మనసులోనే తుఫాను, సుడిగా లుల తాండవ నృత్యం జరుగుతోంది. ఒకదాని తర్వాత మరొకటి దెబ్బలు తగులుతున్నాయి.

ఆమె ఎత్తయిన చెట్టు కొమ్మమీదికెక్కి అక్కడి నుంచి దూకేస్తుందా? మరి, విషం తాగుతుందా? లేక రాళ్ళతో కొట్టికొట్టి బితాన్ తలని బద్దలు చేస్తుందా?

కానీ ఆమె ఏమీ చెయ్యలేదు. అత్యంత గంభీ రంగా, నిరాశతో, ఉదాసీనమైన కళ్లతో అలాగే చూస్తూ వుండిపోయింది.

దూరంగా అడవి పొదల్లో మిణుగురు పురు గులు చీకట్లో తళుకు తళుకుమంటున్నాయి. చుట్టు ప్రక్కల నక్కలు తిరుగాడుతున్నాయి.

ఏ తోడూ లేని పాలిచ్చే ఒంటరిగోవు తనకు సుపరిచితమైన దారిలో నడుచుకుంటూ, తన యజ మాని పశువుల శాలలోకి తిరిగొచ్చినట్టు...

సరిగ్గా అలాగే...

పైన ఆకాశంలో మెరుస్తున్న నక్షత్రాల వెలుగులో మసకమసకగా కనిపిస్తున్న, దుమ్ము ధూళి నిండిన కాలిబాట ననుసరిస్తూ ఆమె ఒక్కో అడుగు వేస్తూ ముందుకు నడుస్తోంది. ★

